## క్లుప్తంగా

### తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

మామిడికుదురు: వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకుంటామని లూటుకుర్రు సర్పంచ్, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో శనివారం జరిగిన గ్రామసభకు ఆయన అధ్యక్షత వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించి నీటి ఎద్దడిని నివారించాలని ఉప సర్పంచ్ కోట బ్రహ్మానందంతో పాటు వార్డు సభ్యులు వినతిపత్రం ఇచ్చారు. సర్పంచ్ తాతకాపుతో పాటు పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణరాజుకు దీన్ని అందజేశారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి ట్యాంకుకు వెంటనే ప్రారంభించే విధంగా తక్షణ చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. గ్రామసభలో సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పీహెచ్‌సీ ఉద్యోగులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### ఉత్తమ క్షేత్ర సహాయకుడిగా శ్రీను



శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

అంబాజీపేట: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మాచవరం క్షేత్ర సహాయకుడిగా పనిచేస్తున్న మట్టపర్తి శ్రీనివాసరావు ఉపాధి హామీ పథకంలో ఎస్సీలకు ఎక్కువ పనులు కల్పించినందుకు గాను డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని డ్వామా పీడీ మధుసూదనరావు ఉత్తమ క్షేత్ర సహాయకుడిగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు కాకినాడలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ ప్రశంసాపత్రాన్ని, మెమెంటోను అందుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శ్రీనును ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఈఓపీఆర్డీ బి.మమత, ఏపీఓ అడపా వెంకటకృష్ణ, నాయకులు మైలా ఆనందరావు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

### భూసార పరీక్షలతో మేలు

సఖినేటిపల్లి: దాళ్వా అనంతరం చేలల్లో భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల రైతులకు అన్ని విధాలా ఎంతో మేలు చేకూరుతుందని మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ ఇంజేటి శామ్యూల్‌రాజు అన్నారు. శనివారం శృంగవరప్పాడు ఆర్‌బీకే వద్ద మట్టి నమూనాల వారోత్సవాలు మండల స్థాయిలో ఆ శాఖ నిర్వహించింది. గ్రామస్థాయి వ్యవసాయ శాఖ అసిస్టెంట్‌లు, సిబ్బందికి భూసార పరిరక్షణ, మట్టినమూనాల సేకరణపై ఒక రోజు శిక్షణను ఏవో పీవీ నరసింహారావు ఇచ్చారు. మట్టి నమూనాల ఆవశ్యకత, మట్టి నమూనాల ప్రాముఖ్యత గురించి కూడా ఏవో వివరించారు. సర్పంచ్ రావి నాగవెంకటలక్ష్మీదేవి, ఎంపీటీసీ యెనుముల కొండమ్మ, స్థానికులు రావి త్రిమూర్తులు, యెనుముల కుమార్ పాల్గొన్నారు.

### ఎరువుల వాడకంపై శిక్షణ

రావులపాలెం: మట్టి నమూనా పరీక్షల ఫలితాల విశ్లేషణతో ఎరువుల వాడకంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని ఆర్‌బీకే ఇంచార్జ్‌లకు మండల వ్యవసాయ అధికారి బి.మీనా శనివారం నిర్వహించారు. మండలంలోని వెదిరేశ్వరం ఆర్‌బీకేలో జరిగిన ఈ సదస్సులో గ్రామ వ్యవసాయ అధికారులకు, ఉద్యాన సహాయకులకు, ఆర్‌బీకే ఇన్‌చార్జులకు మట్టి నమూనా, సేకరణ వాటి ఫలితాల విశ్లేషణపై అవగాహన కల్పించారు. అలాగే ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకంపై రైతులకు ఏ విధంగా సూచనలు ఇవ్వాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు. అనంతరం రావులపాడులోని రైతు క్షేత్రంలో మట్టి నమూనాను సేకరించే విధానాన్ని ప్రయోగాత్మకంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ మీనా, సిబ్బంది పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో ఖురాన్ అవతరణ దినోత్సవం

మామిడికుదురు: ముస్లింల పవిత్రగ్రంథం 'ఖురాన్' అవతరణ దినోత్సవాన్ని శనివారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. 'షబే ఖదర్'గా వ్యవహరించే ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా మసీదులను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. షబే ఖదర్‌లో భాగంగా శుక్రవారం రాత్రి 11 గంటల నుంచి శనివారం ఉదయం 'సహరి' వరకు నమాజులు, ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సామూహిక ఖురాన్ పఠనంతో పాటు ప్రత్యేక మజ్లిస్‌లు నిర్వహించారు. స్థానిక నస్రుమినల్లా షియా మసీదులో మత ప్రబోధకులు షబ్బర్ అలీజైదీ ఖురాన్ అవతరణ రాత్రి ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు. నగరం, మొగలికుదురు మసీదుల్లో కూడా షబే ఖదర్‌ను ఘనంగా జరిపించారు. మొగలికుదురు మసీదులో కూడా ప్రార్థనలు జరిగాయి. నగరం పెద్ద పంజీషాలో కర్బే హుస్సేన్ జైదీ అధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. అనంతరం సహరి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

అంబాజీపేట: గ్రామ స్థాయి నుంచి జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని జనసేన పార్టీ ఐటీ విభాగం కమిటీ సభ్యుడు పెన్నమరెడ్డి నాగబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో ఉన్న కమ్యూనిటీ భవనంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. పార్టీ ఐటీ విభాగం కమిటీ సభ్యుడిగా నియమితులైన నాగబాబును పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.

# వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే రెఫరెండం

- ఎంపీలు సుభాష్‌చంద్రబోస్
- మాచవరం, రావులపాలెంలో గడప గడపకూ..
- పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

అంబాజీపేట: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాల అమలే రెఫరెండంగా సీఎం జగన్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ స్పష్టం చేశారు. మాచవరంలో సచివాలయం-4 పరిధిలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి కోసమే రాజకీయాలు చేస్తున్నారని, ఈ విషయంపై ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ప్రజల సంక్షేమం కోసమే అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలు వీటిని రద్దు చేసే ధైర్యం, దమ్మూ ఉందా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర విభజన వల్ల, కరోనా వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని అయినప్పటికీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ ప్రజలను ఆదుకున్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్, జగన్‌మోహన్‌రెడ్డిలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సీఎం జగన్ రూ.130 వేల కోట్లు వ్యవసాయ రంగానికే ఖర్చు పెట్టారన్నారు. అమలాపురం ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా భావించి రాష్ట్రాభివృద్ధికి సీఎం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. నాలుగేళ్లలో ఇచ్చిన హామీలను నూరు శాతం పూర్తి చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటే పేద ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. అందుకు మీరంతా మాకు అండగా ఉండాలని కోరారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో పతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వారు పొందిన లబ్ధిని వివరించి బ్రోచర్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, పేరి శ్రీనివాస్, మట్టా పార్వతి, దొమ్మేటి సత్యమోహన్, వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు, కొర్లపాటి కోటబాబు, మైలా ఆనందరావు, అప్పన శ్రీను, ముత్తాబత్తుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాచవరంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న రాజ్యసభ సభ్యుడు సుభాష్‌చంద్రబోస్, ఎంపీ అనురాధ, ఎమ్మెల్యే చిట్టిబాబు

### సంక్షేమాన్ని వివరిస్తూ... సమస్యలు పరిష్కరిస్తూ... రావులపాలెంలో గడప గడపకు

రావులపాలెం: రావులపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నిర్వహించారు. గ్రామంలోని సచివాలయం -3 పరిధిలో సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్(డీబీటీ) విధానంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ఫలాలు అందించిన ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి సిఫారసులు లేకుండా పార్టీలకు అతీతంగా గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఒక్క రావులపాలెంలోనే ఇప్పటి వరకు బీసీ లబ్ధిదారులకు రూ.28,94,93,291, ఎస్సీ లబ్ధిదారులకు రూ.9,00,61,577, ఎస్టీ లబ్ధిదారులకు రూ.1,02,76,210, మైనారిటీ లబ్ధిదారులకు రూ.2,11,80,939, కాపు లబ్ధిదారులకు రూ.13,06,15,918, ఇతర సామాజిక వర్గాల లబ్ధిదారులకు రూ.33,23,10,180 కలిపి మొత్తంగా రూ.88,18,58,106 నేరుగా వారి ఖాతాలకు జమ చేశారన్నారు. ఇవే కాకుండా రూ.కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, కామయ్య చెరువు రహదారిని సీసీ రోడ్డుగా తీర్చిదిద్దామన్నారు. లిటిల్ ఫ్లాక్ చర్చి, శివాలయం మీదుగా ఆదిలక్ష్మీనగర్ మెయిన్ రోడ్డును సీసీ రోడ్డుగా అతి త్వరలో నిర్మించబోతున్నామన్నారు. విశ్వబ్రాహ్మణులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించామని, వివిధ కమ్యూనిటీ భవనాలను కూడా నిర్మించనున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు శంకుస్థాపన చేసి వదిలేసిన పలివెల మీడియం (కామయ్య చెరువు) డ్రైను ఆధునీకరణ పనులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. గ్రామంలో 5 సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు నిర్మిస్తున్నామని, నాడు నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం రావులపాలెం గ్రామ పంచాయతీ వద్ద రూ.40 లక్షలతో నూతనంగా కొనుగోలు చేసిన 4 చెత్త సేకరణ వాహనాలను గ్రామంలోని పారిశుద్ధ్య నిర్వహణ కోసం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాకా ప్రసన్నకుమార్, ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రావులపాలెంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

### కొత్తగా ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

సఖినేటిపల్లి: మండలంలోని ఉయ్యూరువారి మెరక పంచాయతీ వద్ద శనివారం సర్పంచ్ ఓగూరి రత్నకుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కొత్తగా ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, హౌస్ లైన్లకు అదనపు విద్యుత్ పోల్స్ వేయాలని, తమ వార్డుల్లో రోడ్లు నిర్మించాలని సమావేశంలో ప్రజలు కోరారు. కార్యదర్శి ఎస్ఆర్‌కే రాజు, పాలకవర్గ సభ్యులు, ఓగూరి బాబులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్‌కి ఘన నివాళులు



మాజీ సర్పంచ్ వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు: మండలంలోని మూలస్థాన అగ్రహారంలో కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి శనివారం పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ సలాది వెంకన్న (76) కుటుంబాన్ని పరామర్శించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతికి గల కారణాలను ఆయన కుమారుడు జయప్రకాష్ నారాయణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, కె.పేర్రెడ్డి, సుంకర కామరాజు, రేలంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### 24న కనక మహాలక్ష్మమ్మ జాతర



మామిడికుదురు: అప్పనపల్లి గ్రామదేవత కనక మహాలక్ష్మమ్మ జాతర మహోత్సవం ఈ నెల 24 సోమవారం జరుగుతుందని ధర్మకర్తల మండలి చైర్మన్ తులా నాగరాజు శనివారం తెలిపారు. అమ్మవారి జాతర 24వ తేదీ సోమవారం నుంచి 28వ తేదీ శుక్రవారం వరకు అయిదు రోజులు జరుగుతాయన్నారు. 24వ తేదీ రాత్రి అమ్మవారి జాతర, 25వ తేదీ అమ్మవారికి నైవేద్యాలు, 26వ తేదీ బుధవారం అమ్మవారి తీర్థం జరుగుతుందన్నారు. 28వ తేదీ శుక్రవారం అన్న సమారాధన జరుగుతుందని చైర్మన్ తెలిపారు. జాతర మహోత్సవాలను పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

### కిక్కిరిసిన వేంకటేశ్వరుని ఆలయం

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువు వేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. స్వామి వారికి ఆలయ ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. స్వామిని అధిక సంఖ్యలో దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి కానుకలు, మొక్కులు చెల్లించారు. చిన్నారులకు తులాభారం నిర్వహించారు. భక్తులు స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించారు.

### స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించాలి

అంబాజీపేట: గ్రామ కొర్లపాటివారిపాలెంలో వేంచేసిన శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని భక్తులందరి సహకారంతో ఘనంగా నిర్వహిద్దామని ఆలయ కమిటీ సభ్యులు భక్తులను ఆహ్వానించారు. ఈనెల 30న జరిగే శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామి వారి దివ్య కల్యాణాన్ని కనులారా తిలకించేందుకు ఆలయానికి తరలి రావాలని ఆహ్వానిస్తూ స్వామివారి ఉత్సవమూర్తులతో శనివారం గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు పాణింగపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో కొర్లపాటివారి పాలెం, అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్ మీదుగా గ్రామోత్సవం నిర్వహిస్తూ భక్తులను ఆహ్వానించి, కరపత్రాలను భక్తులకు అందించారు. కార్యక్రమంలో మేడిది చిన్న, నయినాల ప్రభాకర్, రవణం హరిబాబు, పళ్ళ నరసింహారావు, వీరా సతీష్, కొర్లపాటి బాబి, గొలకోటి రాజు, అరిగెల బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు



మాచవరంలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు



మోరిపోడులో జగనన్నే మా భవిష్యత్‌తో నాయకులు త్రిమూర్తులు, ముప్పర్తి నాగభూషణం



సోంపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు



గంటిలో వృద్ధునికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న సర్పంచ్ బంగార్రాజు



చెముడులంకలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తమ్మన

### గ్రామాల్లో చురుగ్గా జగనన్నే మా భవిష్యత్

అంబాజీపేట: ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనను చూసి జగనన్నే మా భవిష్యత్తు అని ప్రజలు అంటున్నారని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజులు అన్నారు. మాచవరంలో జేసీఎస్ మండల కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా బాసటగా నిలవాలన్నారు. రాబోయే రోజుల్లో ఈ పథకాలన్నీ కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందుకు మీరంతా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టా పార్వతి, అప్పన శ్రీను, కుసుమ శ్రీను, కుసుమ వరలక్ష్మి, మైలా ఆనందరావు, దొమ్మేటి రాధాసూర్యనారాయణ, చింతపల్లి వెంకటేశ్వరరావు, గుబ్బల నాగమహేష్, వెన్నపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించిందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి నాగలక్ష్మి అన్నారు. శనివారం సోంపల్లిలో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సచివాలయ కన్వీనర్ సంకరపు కృష్ణమోహన్, పార్టీ నాయకులు తిరుమాని రాజు, బొమ్మిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బి.సావరంలో సర్పంచ్ కడియం రమాదేవి, సొసైటీ అధ్యక్షుడు కంచి వెంకటరమణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ములికిపల్లిలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**మోరిపోడులో..**

సఖినేటిపల్లి: మండలంలోని మోరిపోడులో శనివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని పీఏసీఎస్ అధ్యక్షుడు ముప్పర్తి త్రిమూర్తులు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ముప్పర్తి నాగభూషణం, సచివాలయ కన్వీనర్లు, గృహసారథి, వలంటీర్లతో కలసి వెళ్లి నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి నాడు గత టీడీపీ ప్రభుత్వ పాలన, నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో వ్యత్యాసాన్ని వారు వివరించారు. సచివాలయ కన్వీనర్లు మొల్లేటి మల్లేశ్వరి, వలవల అంజిబాబు, గుర్రం రాజు, గృహసారథి చెల్లుబోయిన శ్రీనివాస్, స్థానికులు పాల్గొన్నారు.

**కొత్తపేటలో..**

కొత్తపేట: పేద, మధ్య తరగతి కుటుంబాల సంక్షేమ సారథిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో ఆర్థిక ప్రగతికి బాటలు వేశారని సీనియర్ నాయకుడు, గంటి సర్పంచ్ సాగి బంగార్రాజు అన్నారు. మండలంలోని గంటిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ రాష్ట్రానికి మంచి భవిష్యత్ కల్పించడం జగన్‌కు తప్ప ఇంకెవరికీ సాధ్యం కాదన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ సేవాదళ్ కన్వీనర్ గూడపాటి ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు ముళ్ల జనార్దన్, పీఏసీఎస్ పర్సన్ మట్టపర్తి వెంకట్రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు భూపతిరాజు సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఆలమూరులో..**

ఆలమూరు: పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యాన మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తుంది. ప్రతి గ్రామంలోను నువ్వే మా నమ్మకం జగన్ అంటూ నినదిస్తున్నారు. పార్టీ శ్రేణులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు, గృహసారథులంతా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న తీరు ప్రజలను ఆలోచింపజేస్తుంది. ఇంటి యజమానుల అనుమతితో జగనన్న మా భవిష్యత్ స్టిక్కర్ అంటిస్తున్నారు.

## సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



పనసలదొడ్డిలో అంగన్‌వాడీ భవనం పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ గంగాధరరావు, జెడ్పీటీసీ రమాదేవి

కొత్తపేట: గ్రామాల్లో అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ, శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి ఆయా లబ్ధిదారులకు సూచించారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని స్థానిక మద్దులమెరక, ఏనుగులమహల్, శీలంవారిపాలెం, మండలంలోని పలివెల ఎస్సీ పేట అంగన్‌వాడీ భవనాల ఆధునీకరణకు జెడ్పీ నిధులు రూ.2 లక్షలు చొప్పున మంజూరయ్యాయి. ఆయా పనులకు శనివారం ఎంపీపీ గంగాధరరావు, జెడ్పీటీసీ రమాదేవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి కృషి ఫలితంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల సాధనలో నియోజకవర్గం జిల్లాలోనే ముందుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు ఈ ప్రభుత్వంలో జగ్గిరెడ్డి చొరవతో పరిష్కారయ్యాయన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖల ద్వారా ఆరోగ్యానికి అవసరమైన విటమిన్స్, ఎన్నో పోషక విలువలతో కూడిన పోషకాహారం సరఫరా చేస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ దంగేటి వెంకటనాగమణి, సర్పంచ్‌లు బూసి జయలక్ష్మి, సాదే లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు గునిపే శ్యామల, పల్లి శాంతి, పీఏసీఎస్ పర్సన్ దంగేటి సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ కన్వీనర్ జీపీ, ఎంపీడీఓ ఈ.మహేశ్వరరావు, సీడీపీఓ పి.శారద, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో లోపాలు సరిదిద్దేందుకే పర్యటనలు



చింతలపల్లిలో నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

**కలెక్టర్ హిమాన్షుశుక్లా**

రాజోలు: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేయడంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న లోపాలను సరిదిద్దేందుకే గ్రామాల్లో పర్యటిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా తెలిపారు. శనివారం ఆయన చింతలపల్లిలో విస్తృతంగా పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన కలెక్టర్ శుక్లాను సర్పంచ్ మట్టా ప్రసన్నకుమారి, సురేష్ దంపతులు గౌతమబుద్ధుని జ్ఞాపిక ఇచ్చి సాదరంగా గ్రామంలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, బాలామృతం తదితర పథకాలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనులను పరిశీలించారు. జగనన్న గోరుముద్ద పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా బాలికల్లో రక్తహీనత తగ్గించాలన్నారు. స్థానికంగా జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించారు. సాధారణ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా గ్రామంలో ఉన్న పోలింగ్ బూత్‌లతో పాటు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో భాగంగా వైద్యులు అందిస్తున్న సేవలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీఓ వసంతరాయుడు, జిల్లా గృహనిర్మాణ సంస్థ ఇంజినీర్ సీహెచ్ బాబురావు, పంచాయతీ రాజ్ ఎస్ఈ కె.చంటిబాబు, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, డీఎల్‌డీఓ విజయదాస్, తహసీల్దారుర్ ముక్తేశ్వరరావు, ఎంపీడీఓ జి.భీమారావు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో ఆర్థిక ప్రగతి సాధించాలి

కొత్తపేట: పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో ఆర్థిక ప్రగతి సాధించాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సూచించారు. ఇటీవల నూతన ఎమ్మెల్సీగా ఎన్నికై పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఇజ్రాయిల్ అభినందన సత్కారం శుక్రవారం రాత్రి స్థానిక జేమ్స్ ఫౌండేషన్ ఆఫ్ షారోన్ ప్రేయర్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. ప్రేయర్ చర్చి పాస్టర్ రెవరెండ్ వై.ప్రదీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తనపై మీరందరూ చూపుతున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాల పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. ప్రతి కుటుంబంలో పిల్లలను విధిగా చదివించాలనే లక్ష్యంతో అమ్మఒడి పథకం నుంచి ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావలనే ఉద్దేశంతో చేయూత వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాలకు చెందిన కుటుంబాల్లో పిల్లలందరినీ చదివించడం ద్వారా విజ్ఞానవంతులను చేయాలన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా విద్యా, ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో మదర్ విజయజేమ్స్, లెక్చరర్ సీహెచ్ విజయకుమార్, గ్రామ పెద్దలు, నాయకులు ఆర్‌కే, శ్రీను, వెర్రిబాబు, శ్రీను సంఘ సభ్యులు ఆనంద్‌జ్యోతి, హనీషా, జోయల్, లిల్లీ, పాస్టర్ రవిశాస్త్రి, కృప తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ దంపతులను సత్కరిస్తున్న సంఘ పెద్దలు

### కాలువలో పడిన వ్యక్తిని రక్షించిన ఫైర్ సిబ్బంది

కొత్తపేట: ప్రమాదవశాత్తూ కాలువలో పడిన వ్యక్తిని ఫైర్ సిబ్బంది బయటకు తీసి కాపాడారు. స్థానిక గణేష్‌నగర్‌కు చెందిన మేకల రాజు లారీ డ్రైవర్. శనివారం స్థానిక సిద్ధార్థ, శతాబ్ది కళాశాలల వద్ద బొబ్బర్లంక-ముక్తేశ్వరం కాలువలో ప్రమాదవశాత్తూ పడిపోయాడు. వెంటనే స్థానికులు గమనించి ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఎస్ఎఫ్ఓ ప్రభాకరరావు సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని కాలువలో పడి కొట్టుకుంటున్న వ్యక్తిని బయటకు తీసి రక్షించారు. అతను చెప్పిన వివరాల ఆధారంగా అతడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి అనంతరం వారికి అప్పగించారు.

### నిర్ణీత సమయానికి టీకాలు అందించాలి

ఆలమూరు: మండలంంలోని పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్‌సీల ఉప కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది శనివారం చిన్నారులకు టీకాలు వేశారు. వైద్యాధికారులు ఎం.సుమలత, ఆర్.సుదర్శన్‌బాబు ఆధ్వర్యంలో ఆలమూరు-1, ఆలమూరు-2, పెనికేరు, పినపళ్ల, సూర్యారావుపేట, జొన్నాడ శివారు మూలాటి రేవు, చొప్పెల్ల శివారు శ్రీరామ్‌నగర్ కాలనీ, మడికి శివారు మల్లవానితోట, గుమ్మిలేరు గ్రామాల్లో అనేక మంది చిన్నారులకు ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది టీకాలను వేశారు. చిన్నారులకు వివిధ వ్యాధుల నివారణకు అందజేశారు.